ChimataMusic.com

# రామచిలకా పెళ్ళికొడుకెవరే??

**చిత్రం: రామచిలక (1978)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మంచిరోజు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మంచిరోజు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

**చరణం 1:**

ఏరులాంటి వయసు.. ఎల్లువైనా మనసూ..

ఎన్నెలంటి వన్నె చూసి ఎవరొస్తారో??

ఏరులాంటి వయసు.. ఎల్లువైనా మనసూ..

ఎన్నెలంటి వన్నె చూసి ఎవరొస్తారో??

తుళ్ళిపడకే..

తుళ్ళిపడకే కన్నెగువ్వ తుమ్మెదెవరో రాక ముందే..

ఈడు కోరే తోడు కోసం గూడు వెతికే కన్నెమొలకా!!

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మంచిరోజు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

## చరణం 2:

ఊరు దాటే చూపు.. చూపు దాటే పిలుపూ.

ఆరుబైట అందమంతా ఆరబోసేరే!!

ఊరు దాటే చూపు.. చూపు దాటే పిలుపూ.

ఆరుబైట అందమంతా ఆరబోసేరే!!

గోరువంకా..

గోరువంకా దారివంక కోరుకున్న జంట కోసం..

ఆశలెన్నో అల్లుకున్న.. అంతలోనె ఇంత ఉలుకా!!

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

మాఘమాసం.. మంచిరోజు..

మనువాడే పెళ్ళికొడుకెవరే??

రామచిలకా పెళ్ళికొడుకెవరే??

రామచిలకా పెళ్ళికొడుకెవరే??